క్లుప్తంగా

గణేశ్ టౌన్‌షిప్ వద్ద బస్ స్టాప్ కోసం వినతి



వినతిపత్రం ఇస్తున్న కాలనీ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని ఇల్లెందు రోడ్‌లో ఉన్న గణేశ్ టౌన్‌షిప్ వద్ద బస్సుల రిక్వెస్ట్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ఖమ్మం బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ వీరన్నకు వినతిపత్రం అందించారు. గణేశ్ టౌన్‌షిప్‌తో పాటు పరిసర ప్రాంతాలు, వీధుల్లో మొత్తం 800 గృహాలు 1500కు పైగా జనాభా ఉంటున్నారని, ఇక్కడి నుంచి నిత్యం వివిధ పనులు, ఉద్యోగ రీత్యా ప్రయణించే వారి సంఖ్య అధికంగా ఉందని పేర్కొన్నారు. చాగంటి రవీందర్‌రెడ్డి, రాయల శ్రీనివాసరావు, యాకూబ్‌పాషా, కె.ప్రకాశ్‌రావు, పి.మీరాప్రసాద్, ఈ.పద్మావతి, అనిల్‌కుమార్, ఎస్.పార్వతి బి.శాంతిలక్ష్మి, వెంకటరామయ్య ఉన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

ఖమ్మంసహకారనగర్: సుచరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని శ్రీనివాసనగర్ గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ టి.వి.అప్పారావు తెలిపారు. పాఠశాలకు చెందిన జి.ఈశ్వరప్రకాశ్, రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్, డి.హిమాన్షు, వి.నాగసాత్విక పి.రామ్‌చరణ్, పి.నవదీప్ జిల్లా మొదటి ర్యాంక్, కె.నిత్యశ్రీ, దేవల్‌సాయి జిల్లాస్థాయి 2వ ర్యాంక్ సాధించగా.. 16న హైదరాబాద్‌లోని లలిత కళాతోరణంలో ప్రశంసాపత్రాలు అందజేస్తారని చెప్పారు. పాఠశాల డైరెక్టర్ టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రఘునాథపాలెం: మండలంలోని వీ.వీ.పాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జె.శంకర్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని వేపకుంట్ల, గణేశ్వరం, చింతగుర్తి, చెరువుకొమ్ముతండా తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వెల్లడించారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

డాక్టరేట్ గ్రహీతకు సన్మానం

ఖమ్మంమామిళ్లగూడెం: ఇటీవల డాక్టరేట్ అందుకున్న ఖమ్మంకు చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌ను సోమవారం కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం గౌరవ అధ్యక్షుడు, అంబేడ్కర్ స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు నాగరాజ్ ఆధ్వర్యాన సన్మానించారు. కార్యక్రమంలో నాగార్జున, సుధీర్, వెంకటేశం, ప్రసాద్, రాజేశ్, భరత్, రాము, శ్రీను, కళాకారులు రాందాస్, నర్సింహారావు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	మదగజరాజా
సాయిరాం	డాకు మహారాజ్
శ్రీనివాస	డాకు మహారాజ్
ఆదిత్య	గేమ్ చేంజర్
సినీ గెలాక్సీ	ఏజెంట్ గై001

-ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు	(రూ.ల్లో)
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	38		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	26		20
కాకర	38	చుక్కకూర	3
బీర	48		20
దొండ	32	తోటకూర	3
పొట్లకాయ	40		20
చిక్కుడు	38	గోంగూర	4
గోరుచిక్కుడు	44		20
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	54		40
క్యారెట్	26	పుదీన	1
బీట్‌రూట్	28		25
క్యాప్సికం	48		

-ఖమ్మం వ్యవసాయం

ఓవర్‌టేక్‌తో ప్రాణాపాయం

- నిబంధనలు పాటించని వాహనదారులు
- ప్రమాదాలతో రోడ్డున పడుతున్న కుటుంబాలు



ముందు వాహనాన్ని ఓవర్‌టేక్ చేసేందుకు వెళ్తున్న కారు..

ఖమ్మంక్రైం: ఓవర్‌టేక్ నిత్యం చిన్న, చిన్న గల్లీల నుంచి బైపాస్, హైవేలపై మనకు కనపడేది. ఏదో అత్యవసర పని ఉన్నట్లు, ముందుగా చేరుకుంటే ఏదో సాధించామనే భావనతో పలువురు వాహనదారులు తమ ముందు ఉన్న వాహనం ఏదైనా ఒకటే అన్నట్లు ఓవర్‌టేక్ చేస్తున్నారు. ఈ క్రమాన జరుగుతున్న ప్రమాదాలతో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా.. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు.

పెరిగిన రోడ్డు ప్రమాదాలు.

జిల్లా మీదుగా వరంగల్, కోదాడ, సూర్యాపేట, హైదరాబాద్‌కు వెళ్లే హైవేలు ఉండగా వేలాది మంది వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే, చాలా మంది రోడ్డు నిబంధనలు పాటించకుండా తమ ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నాల్లో ప్రమాదాల బారిన పడుతున్నారు. ముందు వెళ్తున్న వాహనాన్ని దాటే క్రమాన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన లేకపోవడంతో ఈ ఘటనలు జరుగున్నాయి. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోడ్రైవర్లు కూడా భారీ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమాన వేగం పెంచుతుండటంతో అందరి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది. ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అలాగే, రోడ్లపై ఇటీవల ఓవర్‌టేక్ చేస్తూ మృత్యువాత పడిన వారిలో ఎక్కువగా ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. ఖమ్మం – వైరా, ఖమ్మం – సూర్యాపేట రహదారులపై ఇలాంటి ప్రమాదాలు తాజాగా జరిగాయి.

వచ్చీరాని డ్రైవింగ్

పెరిగిన ఆర్థిక స్తోమత, కుటుంబ అవసరాల నిమిత్తం చాలామంది కార్లు కొనుగోలు చేస్తున్నారు. అయితే దీనిని నడపడానికి సరైన శిక్షణ తీసుకోకుండా రోడ్డెక్కుతుండటం గమనార్హం. తమ ముందు వెళ్తున్న వాహనాలను దాటే క్రమాన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన లేక ప్రమాదాలకు గురవుతున్నారని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో ఇలా ఓవర్‌టేక్ చేస్తూ ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇందులో క్షతగాత్రులుగా మిగిలినవారి జీవితాలు ఒక్కసారిగా తలకిందులయ్యాయి. మృతిచెందిన వారి కుటుంబాలు వీధినపడ్డాయి. అనుకోకుండా సంభవించిన ఈ ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

నిబంధనలపై అవగాహన అవసరం



బైపాస్, హైవేలు, ఇతర రహదారులపై వెళ్లే వాహనదారులు ఓవర్‌టేక్ చేయాలంటే కుడివైపు నుంచి మాత్రమే దాటాలి. అది కూడా ఎదురుగా వచ్చే వాహనాలను గమనించడంతో పాటు తమ వాహనానికి ఎంత దూరంలో ఉందో గుర్తించాకే ఓవర్‌టేక్ చేయాలి. అలాగే, ముందు వెళ్లేది భారీ వాహనమా, చిన్నదా అని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎడమ వైపు నుంచి, రోడ్డు మలుపుల వద్ద ఓవర్ టేక్ చేస్తే ప్రమాదాలు పొంచి ఉన్నట్టే. ఇది కాక ఇతర రోడ్డు భద్రతా నిబంధనలను కూడా పాటిస్తే ప్రమాదాలు జరగవు.

-వెంకటరమణ, ఇన్‌చార్జ్ డీటీఓ

టీజీవోస్ డైరీల ఆవిష్కరణ



డైరీలు ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

ఖమ్మంసహకారనగర్: ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో టీజీవోస్ డైరీని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను సాధించేందుకు, సమస్యలను పరిష్కరించుకునేందుకు టీజీవోస్ అసోసియేషన్ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మోదుగ వేలాద్రి, డాక్టర్ పి.విజయ్‌కుమార్, సూరంపల్లి రాంబాబు, మాధవరావు, పానుగోటి రవికుమార్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంగ్లిష్ గ్రామర్ సర్టిఫికెట్ కోర్సు షురూ



మాట్లాడుతున్న ఏఎల్ఎన్ శాస్త్రి

ఖమ్మంసహకారనగర్: డిగ్రీ చదువుతున్న విద్యార్థులు భవిష్యత్‌లో రాసే వివిధ పోటీ పరీక్షల కోసం ఇంగ్లిష్ గ్రామర్ సర్టిఫికెట్ కోర్సును ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులు, ఇతరులకు నెల రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్ రెడ్డి మాట్లాడగా.. ఇంగ్లిష్ విభాగాధిపతి ఎ.నర్సమ్మ అధ్యక్షత వహించారు. కోర్స్ కోఆర్డినేటర్ ఎం.రాంబాబు నెల రోజుల పాటు కొనసాగే సిలబస్, విధివిధానాలు, కోర్సు స్వరూపం స్వభావాలను వివరించారు. కార్యక్రమంలో కె.రవికుమార్, డి.బంగారి, శివాజీ, సరిత, విజయలక్ష్మి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనతో లాభాలు..



పార్కులో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఖమ్మంఅర్బన్: అడవుల సంరక్షణ, చెట్లతో వాతావరణ కాలుష్య నివారణకు ఉపయోగపడే అంశాలు పాఠ్య పుస్తకాల ద్వారానే కాకుండా క్షేత్రస్థాయి పర్యటనలతోనూ తెలుస్తాయని రఘునాథపాలెం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పాఠశాల విద్యార్థులను ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ అటవీ పార్కుకు తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంఎస్‌హెచ్ఆర్ఐ) కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని హెచ్ఎం చెప్పారు. విద్యార్థులు పార్కులోని నర్సరీలను సందర్శించారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు, వాటి ప్రాధాన్యతను అటవీశాఖ అధికారులు విద్యార్థులకు వివరించారు.

నేడు కుసుమ హరినాథుల కల్యాణం



ఏకనామ సంకీర్తనలు చేస్తున్న భక్తులు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని శ్రీ కుసుమ హరినాథుల కల్యాణాన్ని మంగళవారం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సోమవారం ఆలయంలో ఏకనామ సంకీర్తనలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల నుంచి భక్తులు పాల్గొంటారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు కలాణ్యం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు బుర్రా సుందరకుమారచార్యులు తెలిపారు.

స్కూళ్లలో వసంత పంచమి..

నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో వసంత పంచమి పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు అక్షరాభ్యాసం ప్రాముఖ్యత తెలిపారు. పూజారులు వేదమంత్రాలతో కార్యక్రమాలు నిర్వహించారు.

-సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంసహకారనగర్: క్రియేటివ్ స్కూల్‌లో..



ఖమ్మంసహకారనగర్: స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో..



ఖమ్మంఅర్బన్: శ్రీచైతన్యగ్లోబల్ విస్తాలో..

14 ఎంపీటీసీ స్థానాలు ఖరారు

ఖమ్మంరూరల్: కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీలో విలీనమైన గ్రామపంచాయతీలు మినహా ఖమ్మం రూరల్ మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలో ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలు ఉంటాయని అధికారులు సోమవారం రాత్రి వెల్లడించారు. గతంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా, పది జీపీలు ఏదులాపురం మున్సిపాలిటీలో విలీనమవడంతో 21 జీపీలు మిగిలాయి. ఆయా పంచాయతీల్లో 43,259 మంది జనాభా ఉండగా, అందులో పురుషులు 21,771 మంది, మహిళలు 21,488 మంది ఉన్నారని ఎంపీడీఓ కుమర్ తెలిపారు. ఈ మేరకు ఎంపీటీసీల స్థానాల జాబితాను జీపీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు వెల్లడించారు.

నివాళులర్పించిన నాయకులు

కూసుమంచి: మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన మల్లీడు నర్సయ్య (100) అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సోమవారం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన కర్ల వెంకటేశ్వర్లు సంతాప సభలో ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ఖమ్మంమామిళ్లగూడెం: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆపార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్‌రావు అన్నారు. బీజేపీ టూటౌన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ సోమవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో దాసరి మధు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, టి.రవీందర్, పువ్వాడ నాగేందర్, విష్ణు, భాస్కరయ్య, పోతుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దాడి చేశారని ఫిర్యాదు

నేలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన ఆర్‌టీఐ కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తనపై దాడి జరిగిందని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నేలకొండపల్లిలో ఆదివారం రాత్రి భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు తాను వెళ్లగా గ్రామానికి చెందిన ఇద్దరు తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, ఘటనను భద్రాచలం రామాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం..



కోతకు గురై ప్రమాదకరంగా మారిన రహదారి

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి తాళ్లచెరువు రహదారి భారీ వర్షాలతో కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామాల మధ్య బ్రిడ్జి వద్ద రోడ్డు తెగిపోగా వందల మీటర్ల మేర రోడ్డు కోతకు గురైంది. దీనికి ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రహదారి పక్కన తారు రోడ్డుతో పాటు సైడ్ బర్మ్ మట్టి కొట్టుకుపోయి భారీగా కోతకు గురైంది. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మాకు న్యాయం చేయండి..



యాగశాలలో పూజ చేస్తున్న మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి: తమకు న్యాయం చేయాలని సివిల్ సప్‌లై హమాలీలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం కలిసి వారి విన్నవించారు. సీఎంఆర్ బియ్యాన్ని వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లో దిగుమతి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. దీంతో తమకు పని లేకుండా పోతోందని వివరించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బట్టపోతుల కిరణ్, పగిడికత్తుల రాంబాబు, పసుపులేటి రంగయ్య, ఉపేందర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరెంపులకు పర్యటన నిమిత్తం వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మహిళలు సోమవారం ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసి అభినందనలు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన పలువురు లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని గోళ్లపాడులో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ప్రతిష్ఠామహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి రూ.లక్ష విరాళంగా అందించారు. తర్వాత నాయుడుపేట సర్కిల్‌లో ఏర్పాటు చేసిన టీ దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో నాయకులు మువ్వా విజయ్‌బాబు, బాలసాని లక్ష్మీనారాయణ, బండి జగదీశ్, చింతమళ్ల రవికుమార్, రామయ్య, మల్లారెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీడీసీ చైర్మన్‌కు అభినందన

కూసుమంచి: చెరకు అభివృద్ధి మండలి (సీడీసీ) చైర్మన్‌గా నియమితులైన ఈశ్వరమాధారం గ్రామానికి చెందిన ఎరబోలు సూర్యనారాయణరెడ్డిని సోమవారం మండల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించి శాలువాతో సత్కరించారు. పదవికి వన్నె తీసుకురావాలని, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కాగా, కూసుమంచి గ్రామానికి చెందిన అర్చకులు దేవులపల్లి శివరామయ్యశర్మ, అస్నాం విజయ్ మృతిచెందగా వారి కుటుంబాలతో పాటు నాయకన్‌గూడెం, మంగళితండా గ్రామాల్లో పలు కుటుంబాలను మంత్రి పరామర్శించారు.

బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే..



మాట్లాడుతున్న గుండాల కృష్ణ

ఖమ్మంమామిళ్లగూడెం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. సోమవారం ఖమ్మంలో జరిగిన బీసీ కులస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణనలో బీసీలు 56 శాతం పైగా ఉన్నారని తేలినందున గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలని కోరారు. అనంతరం కురాకుల నాగభూషణం, బొమ్మా రాజేశ్వరరావు, కత్తి నెహ్రూ, కూరపాటి వెంకటేశ్వర్లు మట్లాడుతూ. బీసీల పట్ల చిన్నచూపు తగదని, అన్ని పార్టీలు బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. 13 శాతం ఉన్న అగ్రకులాల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం దారుణమని, వెంటనే ఈడబ్ల్యూఎస్‌ను తొలగించాలని కోరారు.

ఆర్థిక సాయం అందించిన మిత్రులు



ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

కామేపల్లి: పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకుని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. పండితాపురం గ్రామానికి చెందిన ఐతనబోయిన వీరయ్య, జంపాల వెంకటేశ్వర్లు, దొంతగాని ధనమ్మ స్థానిక కొమ్మినేపల్లి హైస్కూల్‌లో 1985–86 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివారు. ముగ్గురు స్నేహితులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న తోటి స్నేహితులు తమ వంతు సాయంగా రూ.38 వేలను సేకరించి సోమవారం వారికి అందజేశారు. భవిష్యత్‌లో కూడా ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి నాగేశ్వరరావు, అంబడిపూడి వీరయ్య, కటకం శ్రీనివాసరావు, ఎర్రనాగుల వెంకటేశ్వర్లు, పసుమర్తి నాగలక్ష్మి, తుళ్లూరి మాధవి, షేక్ బాబా, శ్రీరంగం మాధవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ గ్రీవెన్స్‌కు 45 ఫిర్యాదులు



ప్రజల సమస్యలు వింటున్న కమిషనర్ అభిషేక్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో 45 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. డివిజన్లలో పారిశుద్ధ్య సమస్యలపైనే ఎక్కువ ఫిర్యాదులు ఉండగా, రెవెన్యూ విభాగం ఫిర్యాదులు కూడా అందాయి. కార్యక్రమంలో ఈఈ కృష్ణాలాల్, ఏఓ శివలింగం, ఆర్ఓ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ




నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి: మండలంలోని పొన్నేకల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన అనుమంచి అనసూర్యమ్మ, గింజల లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బర్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ సంత్రా అనారోగ్యంతో బాధపడుతుండగా ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆంతోటి అచ్చయ్య, తీర్థాల చిదంబరరావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, బోడేపూడి వీరప్రతాప్, నునావత్ సూర్య, అజ్మీరా రాజు, మూడ్ శ్రీను, ధరావత్ రాందాస్, ఈసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తిరుమలాయపాలెం: ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని తిరుమలాయపాలెం పెట్రోల్‌బంక్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన రెబ్బలపల్లి కిశోర్, చామకూరి నగేశ్ బైక్‌పై ఖమ్మం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా పెట్రోల్‌బంక్ ఎదుట ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన కిశోర్ పరిస్థితి విషమంగా మారగా.. స్వల్ప గాయాలతో నగేశ్ బయటపడ్డాడు. వీరిని స్థానికులు 108 ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సోమవారం ఖమ్మం అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఖమ్మం నగర కమిటీల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేకపోతే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బచ్చలకూర వెంకటేశ్వర్లు, అంజయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, డేవిడ్ డక్కలి, దుడ్డేల సైదులు, వెంకట కర్ణ, కుక్కల రాములు, ఎల్.రాములు, నాగేశ్వరరావు వీరస్వామి, వెంకన్న పాల్గొన్నారు.